## 12న శ్రీ స్వామి అయ్యప్ప మూల విరాట్ విగ్రహ పోత కార్యక్రమం.



- కార్యక్రమానికి, స్వాములు, భక్తకోటిపై పవిత్ర కార్యక్రమం నందు వేలాది మంది భక్తులు తరలి రావాలి.
- అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షుడు గూడల శేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ పిటి జగన్నాథం.

**నెల్లూరు, అక్టోబర్ 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు పట్టణంలో వెలసియున్న ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శ్రీ స్వామి అయ్యప్ప వారి దేవస్థానం ఉన్నది. ఈ దేవస్థానమునకు 41 సంవత్సరముల క్రిందట నెల్లూరు నగరము నందలి కో-ఆపరేటివ్ సెంట్రల్బ్యాంక్ ఆవరణమునందు ( 12- 12- 1985 ) సంవత్సరమున ప్రజల సమక్షంలో విగ్రహమునకు పోత పోయడం జరిగిందని తెలిపారు. అయితే ఇప్పుడు కాలాయగుణంగా ఆలయానికి వచ్చే భక్తులకు విగ్రహం సరిగా దర్శనం కానందున దైవ ప్రశ్న వేయగా మరొక పెద్ద ఉత్సవాలను ఏర్పాటు చేసుకోమని ఆజ్ఞ అయినందున ఈనెల 22వ తారీకు పంచలోక విగ్రహము పోతబోయేటకు శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం సంకల్పించినట్లు వారు తెలిపారు. విగ్రహం పోతబోసిన తిరుచూరు వాస్తవ్యులు క్రీస్తు శేషులు శిల్పి మైలపూర్ తిరుమల చారి కుమారులైన షణ్ముఖ ఆచారి వారి కుమారుడు ఎమ్మెస్ చందు ఆచారి వారి ఆధ్వర్యంలో జరుగును ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు తమ స్వహస్తాలతో బంగారమును స్వామి వారి విగ్రహ పోత పోయినప్పుడు పోత పాత్ర లో వేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు అయ్యప్ప దేవస్థానం నందు సోమవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అధ్యక్షులు గు డల శేషగిరిరావు, ఉపాధ్యక్షులు పి టి జగన్నాథం, కమిటీ మెంబర్లు పాల్గొని విగ్రహ ప్రతిష్ట గురించి వివరించారు.

## కురుగొండ్ల, పాశం, గంగా ప్రసాద్ లతో బీద భేటీ





**నెల్లూరు, అక్టోబర్ 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్, మండల పరిషత్, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామక్రిష్ణ, గూడూరు పాశం సునీల్ కుమార్, పార్టీ సీనియర్ నేత గంగా ప్రసాద్ లతో జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా ఎన్నికల పరిశీలకులు దూండీ రాకేష్ లు సోమవారం జిల్లా టిడిపి కార్యాలయంలో సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో డి సి సి బి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకు కేకే చౌదరి, రాపూర మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచేడు వైసీపీ శ్రేణులు టీడీపీ బాట
## 50 మందికిపైగా నేతల చేరిక



- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో చేరిన నాయకులు
- వీపీఆర్ దంపతుల అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై భారీగా వలసలు
- కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేసిన నూతన నాయకులు

**నెల్లూరు, అక్టోబర్ 19, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి మరింత ప్రజాదరణ పెరుగుతోంది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు చేపడుతున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా నేతలు టీడీపీ బాట పడుతున్నారు.

ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ బుచ్చిరెడ్డిపాళెం రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, తెలుగుదేశం యువత రూరల్ అధ్యక్షులు కొప్పు మౌళి ఆధ్వర్యంలో పంచేడు గ్రామానికి చెందిన దాదాపు 50 మందికి పైగా వైసీపీ కీలక నేతలు సాయంత్రం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చిన నాయకులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం చేరిన నాయకులు మాట్లాడుతూ, వీపీఆర్ దంపతుల సమర్థవంతమైన నాయకత్వం, నియోజకవర్గంలో వారు అందిస్తున్న సేవల పట్ల నమ్మకంతోనే పార్టీలో చేరామని వెల్లడించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వీపీఆర్ దంపతుల మార్గదర్శకత్వంలో శ్రమించి, కూటమి అభ్యర్థుల ఘనవిజయానికి తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## 36వ వార్డు అభ్యర్థి గా జర్నలిస్ట్ ఆనంద్ భార్య నామినేషన్ దాఖలు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 19;**

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ 36వ వార్డు అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోలేపల్లి ఆనంద్ జర్నలిస్టు భార్య అయిన రామ తులసికి వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్ఠానం 36వ వార్డ్ అభ్యర్థిగా అవకాశం కల్పించింది. స్థానికంగా 36వ వార్డుకు చెందిన ఆమె అభ్యర్థిత్వానికి సంబంధించి వైసీపీ నాయకులు గెల్లెపోగు సామేలు, ఆకులపల్లి రమేష్ నామినేషన్‌ను బలపరిచారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పదిర రామ తులసి ఆనంద్ నామినేషన్ దాఖలు చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఒంటిమిట్ట జెడ్పిటిసి అభ్యర్థిగా గద్దె మహేశ్వరి






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 19:**

ఒంటిమిట్ట మండల పరిధిలోని ఎన్నికల వేడి స్థానిక సంస్థల పోరులో సర్వత్ర ఉత్కంఠ మండల జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఒంటిమిట్ట మండలంలో రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ మహిళలకు కేటాయించడం తో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గద్దె నాగార్జున సతిమణి గద్దె మహేశ్వరి బరిలోకి దిగి ఆసక్తి చూపుతున్న ఎస్సీ మహిళ అయినటువంటి ఈమె మండల అభివృద్ధికి గాని ప్రజల కష్టసుఖాల్లో భాగం పంచుకోవడానికి ప్రజల ముందుకు వస్తున్నాను. భర్త అడుగుజాడల్లో నడుస్తూ భర్త అనుభవం అండదండలతో ఈమె రంగంలోకి దిగుతుండడం సమాచారం పేద ప్రజలకు అండగా కేవలం అధికార లక్ష్యం కాదు నిరుపేదల ఆకలి తీర్చడం ప్రతి ఒక్కరికి తోడుగా నిలబడడం ఈమె ధ్యేయం నిరంతర ప్రజాసేవకే అంకితమవుతూ ప్రజల ముందుకు వస్తున్న మీ కుటుంబ సభ్యురాలుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది. ఈమె వెనుక నుండి నడిపిస్తున్న భర్త నాగార్జునే మాజీ ఆర్ట్స్ కాలేజ్ చైర్మన్ నిరంతర ప్రజలకు సేవ చేస్తూ విద్యార్థి దశ నుండి కాలేజీ (బి. ఏ) వరకు చదివి ఇప్పుడు ప్రజలకు చేరువ లో ఉంటున్న నాగార్జున సతీమణిని పోటీలోకి నిలబెట్టడం జరిగింది.బలమైన నాయకత్వాన్ని నమ్మి రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలలో ప్రజల ఆడపడుచు అయిన గద్దె మహేశ్వరి ని అత్యధిక గెలిపించాలని హృదయపూర్వకంగా ప్రార్థించడం జరిగినది. నాగార్జున ఆలోచన మహేశ్వరి ఆచరణ ఒంటిమిట్ట మండల ప్రగతి కే అంకితం అంటున్న ఆడబిడ్డ మహేశ్వరి మండల ప్రజలకు నిరంతర ప్రజాసేవ చేస్తూ రైతులకు వ్యవసాయ రంగానికి పూర్తి మద్దతు తెలుపుతూ మండల పరిధిలో పేద ప్రజలకు ఆకలి తీర్చి సంక్షేమ కార్యక్రమానికి ప్రధమ ప్రాధాన్యత ప్రతి గ్రామానికి మౌలిక వసతులు గ్రామీణ ప్రాంతములకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వసతులు కల్పించడం వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని ఆమె ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.

## అర్ధవీడులో టీడీపీ నాయకుడి వాహనాలకు నిప్పు
## మాజీ ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ఇంటి ఆవరణలో ఘటన.. పోలీసుల దర్యాప్తు

**అర్ధవీడు, అక్టోబర్ 19 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో టీడీపీ నాయకుడు, అర్ధవీడు మాజీ ఎంపీపీ పురుషోత్తం రెడ్డికి చెందిన వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంటి ఆవరణలో నిలిపి ఉంచిన కారు, ద్విచక్ర వాహనంపై దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు సమాచారం.

ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో అప్రమత్తమైన బాధితుడు, మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో కారు, ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనతో బాధితుడు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. ఘటనకుసంబంధించి ఆధారాలు సేకరించేందుకు



క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించారు.

గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే వాహనాలకు నిప్పంటించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



ఈ ఘటన వెనుక ఉన్న కారణాలు ఏమిటి? వ్యక్తిగత కక్షలా, మరేదైనా కారణమా? అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. అర్ధవీడులో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నిందితులను త్వరగా గుర్తించి, ఘటనకు గల కారణాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## లింగపాలెం మండలం ధర్మాజిగూడెం బెల్ట్ షాపులపై దాడులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్19**

చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా లింగపాలెం మండలం ధర్మాజిగూడెం గ్రామానికి చెందిన దేసిన సావిత్రి అను మహిళ వద్ద నుంచి 180 ఎమ్.ఎల్. పరిమాణం గల (10) డ్యూటీ పెయిడ్ (DPL)మద్యం సీసాలను స్వాధీన పరుచుకునే ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!

అలాగే ఈ రోజు లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా చింతలపూడి మండలం లోని నాగిరెడ్డిగూడెం మరియు తలార్లపల్లి గ్రామం లలో నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి తనిఖీలు ముమ్మరం చేయడం అయినది!



అలాగే ఈ రోజు లింగపాలెం మండలం లో గల పలు మద్యం దుకాణాలలో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మద్యం స్టాక్ ఎక్సైజ్ డిపో (APSBCL) నుండి వచ్చిన హోలోగ్రామ్/ క్యూఆర్ కోడ్ లను కొన్ని మద్యం సీసాలు ఏ.పి.సురక్ష ఆన్లైన్ యాప్ ద్వారా సాధారణంగా పరిశీలించి,మద్యంఅమ్మకాలుప్రభుత్వ నిబంధనలు ప్రకారం జరపాలని సూచనలు ఉల్లంఘించరాదని, సక్రమముగా పూర్తి నియమాలు/ చట్టాలు పాటించవలసినదిగా మద్యం షాపులోని సేల్స్ సిబ్బందికి తెలిపినారు!

ఈ దాడులలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి.ఐ. శ్రీ. పి. అశోక్ తెలిపారు!

## ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి






- స్థానిక సంస్థల ఎన్నికల సిబ్బందికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్ రెడ్డి, డీఈఓ బాలాజీరావు దిశానిర్దేశం
- బ్యాలెట్ పేపర్ల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారిదే కీలక బాధ్యత
- ఓటింగ్ గోప్యతకు భంగం కలగకుండా ఓటర్లకు సహకరించాలి
- ఎన్నికల విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు

**నెల్లూరు, అక్టోబర్ 19: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది పూర్తి అవగాహనతో, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని నోడల్ అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు సూచించారు.

సోమవారం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవోలు), ఇతర పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వారు ఎన్నికల విధుల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు.

బ్యాలెట్ పేపర్ల నిర్వహణపై పూర్తి అవగాహన అవసరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగిస్తుండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ నిర్వహిస్తున్నందున ఎన్నికల సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ల నిర్వహణ, పంపిణీ, ఓటర్లు బ్యాలెట్ పేపర్లను సక్రమంగా మడతపెట్టి బ్యాలెట్ బాక్సుల్లో వేసే విధానం, పోలింగ్ అనంతరం బాక్సులను సీల్ చేసే ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని ఇతర పోలింగ్ అధికారులకు స్పష్టమైన సూచనలు అందిస్తూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేసేందుకు వచ్చినప్పుడు అవసరమైన సహాయం అందించాలని, అయితే ఓటింగ్ గోప్యతకు ఎలాంటి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా, గోప్యంగా వినియోగించుకునేలా అవసరమైన మార్గదర్శనం చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతించిన రాజకీయ పార్టీల ఎన్నికల ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించాలని, శాంతిభద్రతల సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారే ప్రధాన బాధ్యత వహిస్తారని, తన బృందంలోని ఇతర పోలింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. స్టాట్యుటరీ, నాన్-స్టాట్యుటరీ ఎన్నికల సామగ్రి నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలన్నారు.

ఎన్నికల విధులకు సంబంధించిన పీవో హ్యాండ్‌బుక్ సాఫ్ట్ కాపీలు, ఇతర శిక్షణ మెటీరియల్‌ను ఇప్పటికే అందుబాటులో ఉంచామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా రూపొందించిన ఆరు నిమిషాల ప్రత్యేక అవగాహన వీడియోను కూడా అధికారిక గ్రూపుల్లో షేర్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మెటీరియల్‌ను అధ్యయనం చేయడంతో పాటు డమ్మీ ఫారాల ద్వారా ఫారాల భర్తీపై సాధన చేయాలని, సందేహాలను శిక్షణ సమయంలోనే రిటర్నింగ్ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.

**ఎన్నికల విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు: డీఈఓ బాలాజీరావు**

డీఈఓ బాలాజీరావు మాట్లాడుతూ, ఎన్నికల విధులను ప్రతి ఉద్యోగి తప్పనిసరి బాధ్యతగా భావించాలని, విధులకు గైర్హాజరైతే సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్నికల విధుల విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.

మొదటి విడత శిక్షణ అనంతరం ఈ నెల 24వ తేదీన రిటర్నింగ్ అధికారి (ఆర్వో) స్థాయిలో తదుపరి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సమయానికి సంబంధిత పోలింగ్ కేంద్రం, ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ అధికారులతో కూడిన పూర్తి బృందం కేటాయింపు ఖరారవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమైన అంశాలతో కూడిన శిక్షణ మెటీరియల్‌ను అందించామని, ఈ నెల 24న పీవోలకు హ్యాండ్‌బుక్‌లు అందజేయడంతో పాటు వాటి సాఫ్ట్ కాపీలనుని కూడాఖ షేర్ చేస్తామని వివరించారు.

ఈ నెల 28వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది హ్యాండ్‌బుక్‌ను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా చదివి, పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విధుల నిర్వహణకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే ఈ నెల 24న జరిగే ఆర్వో స్థాయి శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున అత్యవసర సహాయం కోసం ఎదురుచూసే పరిస్థితి రాకుండా ముందుగానే అన్ని అంశాలపై సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్య 1,000కు పైగా ఉండే అవకాశం ఉన్నందున పోలింగ్ ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టవచ్చని తెలిపారు. అందువల్ల సిబ్బంది సమయపాలన పాటిస్తూ, పరస్పర సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి జిల్లాయంత్రాంగానికి మంచి పేరు తీసుకురావాలని స్పెషల్ కలెక్టర్ కేశవర్ధన్ రెడ్డి, డీఈఓ బాలాజీరావు ఎన్నికల సిబ్బందికి సూచించారు.

## మహిషాసుర మర్దిని అలంకరణ భక్తలకు దర్శనం.

## 9వ రోజు వైభవంగా కొనసాగిన శరన్నవరాత్రులు.



**కుందుర్పి అక్టోబర్ 19 జనసముద్రం న్యూస్ :**

భక్తులుకు కన్యకా పరమేశ్వరి, కుందుర్పమ్మ, కనకదుర్గమ్మ ఆలయంలో పరమేశ్వరి దేవత మహిషాసుర మర్ధిని రూప అలంకారంలో దర్శనం బాగ్యం కల్పించారు. అమ్మవారికి అర్చకులు మహేష్ ఆధ్వర్యంలో విశేష పూజలు పుష్పలంకరణ చేపట్టారు. మహిషాసుర మర్ధిని విశిష్టత –

**దుష్ట సంహారిణి:** మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించి లోకాన్ని కాపాడినందుకే అమ్మవారికి 'మహిషాసుర మర్దిని' అనే పేరు వచ్చిందిని చెడుపై మంచి గెలిచిన రోజు విజయదశమి .

**శక్తి స్వరూపం:** బ్రహ్మ, విష్ణు, శివుడు ముగ్గురి తేజస్సు కలిపి అవతరించిన శక్తే దుర్గమ్మ. అందుకే అమ్మవారిని సర్వశక్తిమయిగా కొలుస్తారు.

**అభయ ప్రదాయిని:** మహిషాసుర మర్దినిని పూజిస్తే భయాలు, కష్టాలు తొలగిపోతాయి. ధైర్యం, ఆత్మవిశ్వాసం, విజయం లభిస్తాయని భక్తుల నమ్మకం ఉంది.

**నవరాత్రుల్లో ప్రత్యేకత:** శరన్నవరాత్రుల 9వ రోజు అయిన దుర్గాష్టమి రోజున మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తే. కోరిన కోర్కెలు తీరుతాయని పురాణాలు చెబుతున్నాయి

**ధర్మ రక్షణకు ప్రతీక:** మహిషాసుర మర్దిని కథ మనకు చెప్పేది ఒక్కటే అధర్మం ఎంత బలంగా ఉన్నా, చివరికి ధర్మమే గెలుస్తుంది. అందుకే ఈ రూపాన్ని శక్తికి, న్యాయానికి గుర్తుగా పూజిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## మదనపల్లి లో ఎన్నిక అధికారి పై టీడీపీ అభ్యర్థి దాడి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 19 అక్టోబర్ :**

మదనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి నామినేషన్ల గడువు ముగియడంతో నేటి నుంచి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ మొదలవ్వగా మదనపల్లి పదో వార్డుకు సంబంధించి టిడిపి అభ్యర్థి అయిన శ్రీరామ మహాదేవ నాయుడు తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి నామినేషన్ చించి వేయాలని ఒత్తిడి తేడా ఆయన నిరాకరించడంతో ఎన్నికలు ఉపాధికారి బుర్రయ్యపై దాడి చేసి చొక్కా చింపేసిన ఘటన వెలుగు చూసింది. ఎన్నికల పరిశీలన కేంద్రంలో సీసీ కెమెరాలు తగిన పోలీసు భద్రత లేదని, భవిష్యత్తులో ఎలా ఎన్నికల డ్యూటీ చేయాలో అర్థం కావటం లేదని బుర్రయ వాపోయాడు.

## గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషిచేసి వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలి!నేదురుమల్లి,,



**నెల్లూరు, అక్టోబర్ 19,జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

తిరుపతి జిల్లా వాకాడు లోని నేదురుమల్లి నివాసంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలతో వెంకటగిరి నియోజవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సోమవారం స్థానిక పోరుపై సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఏ ఒక్క స్థానంలోనూ ఏకీగ్రవాలకు తావు లేకుండా ప్రతి చోట వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థులు పోటీలో ఉండాలన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వ ఇంటి ముంగిటికే వచ్చిన సంక్షేమం చేసిన అభివృద్ధితోపాటు కూటమి ప్రభుత్వం సాగిస్తున్న దోపిడి ప్రకృతవనుల ధ్వంసంఅక్రమాలు,తప్పుడు కేసులు మొదలైన వాటిని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని అన్నారు. కూటమి పార్టీ నుంచి నాయకులు,కార్యకర్తలకు ఏ సమస్య తలెత్తిన అందరికీ అండగా నిలబడతానని మూడు మండలనాయకులు భరోసా ఇచ్చారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే నరసాపురాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతాం!





**- మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ అనంతరం కొత్తపల్లి శైలజ జానకిరామ్ ధీమా**

**- గతంలోనూ ప్రజలకు సేవ చేశాం.. భవిష్యత్తులోనూ పట్టణ అభివృద్ధికి 100 శాతం కృషి చేస్తాం**

**నరసాపురం అక్టోబర్ 19**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే

నరసాపురం పట్టణాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొత్తపల్లి శైలజ జానకిరామ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవికి ఆదివారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె జానకిరామ్‌తో కలిసి మీడియాకు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

**అభివృద్ధి మా లక్ష్యం..!**

గతంలోనూ ఎమ్మెల్యేలు, మంత్రులుగా మా కుటుంబ సభ్యులు మేము ప్రజలకు సేవలందించి నరసాపురం పట్టణ అభివృద్ధికి తాము కృషి చేశామని శైలజ జానకిరామ్ పేర్కొన్నారు.

ప్రజల అవసరాలను గుర్తించి, పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులోనూ నరసాపురం పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని దీర్ఘకాలికంగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

**ప్రజల ఆశీర్వాదమే కొండంత బలం**

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో నరసాపురాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

నరసాపురం పట్టణానికి మరింత గుర్తింపు తీసుకురావడంతోపాటు ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని శైలజ జానకిరామ్ వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి చేసి, రాష్ట్రంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవికి నామినేషన్ అనంతరం వారు వెల్లడించిన అభిప్రాయాలు స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతుందన్న అంశంపై పట్టణంలో ఆసక్తి నెలకొంది.

## జిల్లా ప్రగతి, రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయం



**- ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ**

**- అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలి**

**- నెల్లూరును మోడల్ సిటీగా, అమరావతిని ప్రపంచ రాజధానిగా తీర్చిదిద్దుతాం**

**నెల్లూరు, అక్టోబర్ 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

విజయదశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, నెల్లూరు జిల్లా వాసులకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తన హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ పవిత్రమైన రోజున అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడు తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుదూర విజన్, యంగ్ లీడర్ మంత్రి నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వంలో మన అమరావతి రాజధానినిఅ ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో రాత్రింబవళ్లు కృషి చేస్తున్నామని.

రాష్ట్ర భవిష్యత్తును స్వర్ణమయం చేసే దిశగా మా ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. అలాగే నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధికి, స్థానిక ప్రజల సంక్షేమానికి మేము సంపూర్ణంగా కట్టుబడి ఉన్నామని. జిల్లాలోని ప్రతి అర్హుడికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తూ, మౌలిక వసతుల కల్పనతో నెల్లూరును రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా నిలబెడతామన్నారు.. విజయదశమి స్ఫూర్తితో దుష్టశక్తులపై మంచి విజయం సాధించి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తాం, అని స్పష్టం చేశారు.

ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాల మధ్య, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరుకుంటూ మంత్రి నారాయణ మరొక్కసారి రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు అందజేశారు.

## మాచర్ల మున్సిపల్ ఎన్నికలలో జనసేన కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్లు

**- 5వ వార్డుకు నక్షత్ర ప్రసాదరావు, 16వ వార్డ్ కి బత్తుల బాబూరావు (వకీల్ సాబ్), 23వ వార్డుకు కొమర లాల్ గౌడ్ నామినేషన్లు**

**- పెద్ద ఎత్తున తరలివచ్చిన జనసేన నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 19;**

మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో కూటమి తరఫున జనసేనకు చెందిన నక్షత్రపు ప్రసాదరావు, బత్తుల బాబురావు వకీల్ సాబ్, కొమర లాల్ గౌడ్ లు ఆదివారం రోజు వార్డ్ కౌన్సిలర్లుగా నామినేషన్ వేశారు. వారికి మద్దతుగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులిహరి నియోజకవర్గ సమన్వకర్త బూసా రామాంజనేయులు మరియు రుద్రాల రవి, నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. మాచర్ల మున్సిపాలిటీ ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున జనసేనకు ఈ స్థానాలను కేటాయించగా, ఆదివారం రోజు మున్సిపల్ కార్యాలయంలో ప్రసాద్ రావు, బత్తుల బాబూరావు, లాల్ గౌడ్ లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వకర్త



బూసా రామాంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు వేగంగా చేస్తుందని, అందులో భాగంగా వార్డులో జనసేనఅభ్యర్థులనుగెలిపించాలని పిలుపునిచ్చారు.

బత్తుల బాబురావు వకీల్ సాబ్, ప్రసాద్ రావు ఇరువురు రాజకీయ అనుభవజ్ఞులు, ప్రజా సేవలో అనుభవం ఉన్న నాయకులని అన్నారు.

జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ.. కూటమి ధర్మాన్ని పాటిస్తూ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. జనసేన, కూటమి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

అనంతరం బత్తుల బాబూరావు (వకీల్ సాబ్) మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లకు, నియోజకవర్గ జనసేన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. 16వ వార్డ్ అభ్యర్థిగా తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మున్సిపల్ చైర్మన్ తో కలసి వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కౌన్సిలర్లు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పద్ధతికి పెద్ద పీట వేస్తున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**- ప్రశాంత వాతావరణంలో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ**

**- బ్రహ్మనందరెడ్డి గెలిచిన నాటి నుండి మాచర్ల నియోజకవర్గంలో నెలకొన్న ప్రశాంత వాతావరణం**

**- ప్రశాంతంగా ఉన్న వర్తక వ్యాపారులు**

**- గొడవలు,ఘర్షణలు,వివాదాలను ప్రోత్సహించని ఎమ్మెల్యేగా పేరుతెచ్చుకున్న బ్రహ్మనందరెడ్డి**

**- ఘర్షణలు, గొడవలు, కొట్లాటలు, హత్యలతో కొంతకాలంగా తెలుగు రాష్ట్రాలలో అట్టుడికిన మాచర్ల నియోజకవర్గం**

**- గత అనుభవాలతో వివాదాలను ఖండిస్తూ వస్తున్న ఎమ్మెల్యే తీరును ప్రశంసిస్తున్న ప్రజలు**

**జనసముద్రంన్యూస్,మాచర్ల, అక్టోబర్ 19:**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం కలిగించిన సంఘటనలతో పల్నాడు జిల్లాలోని మాచర్ల పేరు తెలియని వారంటూ ఉండరు. రాజకీయంగా ఇక్కడ ఏది జరిగినా సంచలనమే అవుతుంది. ప్రస్తుత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆ పరిస్థితులకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్ర

వ్యాంగా, దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన మాచర్ల నియోజకవర్గంలో జరిగిన కొన్ని సంఘటనలు చూస్తే 2009లో సినిమా హీరో మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించి అనంతరం పార్టీ ప్రచారంలో భాగంగా మాచర్లకు వచ్చి పార్క్ సెంటర్లో ప్రచారం నిర్వహిస్తుండగాఆయనపై గుంపులో ఉన్న గుర్తుతెలియని ఓ వ్యక్తి జెండా కర్రను విసరడంతో చిరంజీవి తలకు కుడివైపు నుదుట భాగాన స్వల్పగాయమైంది. అప్పుడు ఈ ఘటన గురించి రాష్ట్రంలో మాచర్ల పేరు మారు మ్రోగింది. దానికంటే ముందు 1996లో కోట సైదయ్య నర్సరావుపేట పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా సినీ నటులు మురళీమోహన్, రాజాలతో కలిసి ప్రచారం చేస్తుండగా దుర్గిలో ప్రత్యర్థులు జరిపిన రాళ్ళ దాడిలో కోటసైదయ్య తలకు గాయమైంది. ఆరోజు రాత్రి 10 గంటల సమయంలో హుటాహుటిన మాచర్ల లోని రామాటాకీస్ లైన్లో ఉన్న డాక్టర్ నెల్లూరి పార్వతయ్య వద్దకు తీసుకురావడంతో డాక్టర్ పార్వతయ్య చికిత్స చేసి పంపారు.అప్పుడు మాచర్ల నియోజకవర్గం పేరు రాష్ట్రంలో మారుమ్రోగింది. ఆతర్వాత మాచర్ల నియోజకవర్గంలోని దుర్గి మండలం ఆత్మకూరు వద్ద 2001 మార్చి 10వ తేదీన జరిగిన మారణహోమంలో ఒకేసారి ఏడుగురు హత్య చేయబడ్డారు.ఈ హత్యలు బ్రహ్మారెడ్డి చేయించారని అప్పట్లో ఈ ఘటన గురించి అప్పుడు ప్రసార మాధ్యమాలు అంతగా లేనప్పటికీ టీవీల్లో వచ్చే ఒకటిరెండు చానళ్ల ద్వారా ఈవార్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంచలనం కలిగించడంతో పాటు దేశవ్యాప్తంగా మాచర్ల పేరు మారుమ్రోగింది. అదేవిధంగా 2012 లో జరిగిన ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతలలో ప్రచారం చేస్తుండగా అరెస్ట్ చేయడం జరిగింది.అప్పుడు కూడా మాచర్ల నియోజకవర్గం పేరు దేశవ్యాప్తంగా మారుమ్రోగింది. 2019లో



ఎలక్షన్ జరిగిన రోజున అప్పటి టిడిపి అభ్యర్థి అన్నపురెడ్డి అంజిరెడ్డి కాన్వాయ్ తమను వెంబడిస్తుందనే నెపంతో అంజిరెడ్డి కాన్వాయ్ పై అదేరోజు సాయంత్రం ఓటింగ్ సమయం అయిపోయిన తరువాత వైసిపి వర్గీయులు దాడి చేయడం జరిగింది.ఈ దాడిలో అంజిరెడ్డి మామ మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి కి తీవ్ర గాయాలయ్యాయి. వైసీపి అధికారంలోకి వచ్చాక 2020 జనవరి 12న వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో టిడిపి కార్యకర్త తోట చంద్రయ్యను గ్రామంలోని నడిరోడ్డు పై గొంతు కోసి హత్య చేయడం,అది తెలిసి చంద్రబాబు నాయుడు ఆ గ్రామానికి వచ్చి చంద్రయ్య పాడె పట్టడం అప్పట్లో రాష్ట్రంలో సంచలనం కలిగించింది. 2020 మార్చి10న స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలనకు వెల్దుర్తి వెళ్తున్న టిడిపి నాయకులు బుద్దా వెంకన్న,బోండా ఉమా కారుపై దాడి చేయడంతో వారికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన దేశవ్యాప్తంగా ప్రసార మాధ్యమాల్లో హల్చల్ చేసింది. 2023 డిసెంబర్ 16న టిడిపి చేస్తున్న పార్టీ ప్రచారాన్ని అడ్డుకునేందుకు వైసిపి ప్రయత్నించడంతో ఆరోజు వైసిపి కార్యకర్తలపై టిడిపి శ్రేణులు తిరగబడి తీవ్ర స్థాయిలో దాడి చేశారు. దీనికి ప్రతీకారంగా వైసిపి శ్రేణులు టిడిపి పట్టణాధ్యక్షుడు కొమెరా దుర్గారావు స్కార్పియో వాహనాన్ని పెట్రోలుతో దగ్ధం చేసి,టిడిపి కార్యాలయంలో ఫర్నిచర్ను ధ్వంసం చేసి కార్యాలయానికి నిప్పంటించారు. అనంతరం టిడిపి నాయకుల వెంట పడడంతో ఆరోజు వారు తప్పించుకున్నారు. 2024లో ఎలక్షన్ రోజు రెంటచింతల మండలం రెంటాల గ్రామంలో చేరెడ్డి మంజులా రెడ్డిపై దాడి జరిగింది. ఆ మరుసటి రోజు వైసిపి శ్రేణులు మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమయిన కారంపూడిలో కర్రలతో దండుగా వెళ్ళి దాడి చేశారు.ఈ ఘటనతో నియోజకవర్గ ప్రజలు కొన్ని రోజులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఇలా వరుస ఘటనలతో మాచర్ల పేరు దేశ వ్యాప్తంగా మారు మ్రోగింది. ఇవన్ని ఒక విధానమైతే మాచర్ల నియోజకవర్గం 1991లో వెల్దుర్తి మండలంలోని ఓ గ్రామంలో జరిగిన బాంబు పేలుళ్లలో ఆరుగురు దుర్మరణం చెందిన ఘటన కంటే ముందు నుండి సుమారు 35 సంవత్సరాల పాటు 2024 ఎన్నికల వరకు కూడా ఫ్యాక్షన్ తో అట్టుడికింది.

ఎన్నికల అనంతరం టిడిపి అధికారంలోకి రావడం, మాచర్ల నియోజకవర్గంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలవడం జరిగింది.

ఆయన గెలుపుతో అప్పటివరకు నియోజకవర్గంలో ఉన్న భయానక పరిస్థితులు భిన్నంగా మారాయి.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నియోజక వర్గంలో ఎక్కడా వివాదాలకు తావులేకుండా కార్యకర్తలను పట్టుకొస్తున్నారు. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గంలో మాచర్ల మున్సిపాలిటీతో సహా టిడిపి కార్యకర్తలను ఎక్కడా నామినేషన్ వేయకుండా వైసిపి శ్రేణులు నామినేషన్ వేసేందుకు వెళ్ళిన టిడిపి కార్యకర్తలపై దాడులు చేసి వారి చేతుల్లోని నామినేషన్ పత్రాలను లాక్కొని చించి పడేశారు.మాచర్ల నియోజకవర్గంలో జరిగిన ఇలాంటి వరుస సంఘటనలు "మాచర్ల నియోజకవర్గం" అనే పేరుతో సినిమా తీసే స్థాయికి చేరాయి.

కాని ఇప్పుడు టిడిపి అధికారంలో ఉన్నప్పటికీ అవేమి జరుగకుండా ప్రజాస్వామ్యాన్ని గౌరవించే విధంగా ఎన్నికలు జరగాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీసుకున్న నిర్ణయంతో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మాచర్లలో ప్రశాంతంగా ముగిసింది. ఛైర్మన్ అభ్యర్థులతోపాటు అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు వారివారి పార్టీల తరపున స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకోగలిగారు. మాచర్ల నియోజకవర్గం పక్కనే ఉన్న గురజాల నియోజకవర్గంలోని గురజాల, పిడుగురాళ్ల మున్సిపల్ స్థానాలను అధికార బలంతో తమదైనశైలిలో టిడిపి ఏకగ్రీవం చేసుకుంది. కానీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆ విధానానికి అవకాశం లేకుండా ప్రజాస్వామ్యానికి పెద్ద పీట వేశారు. అంతే కాదు ఆయన గెలిచిన నాటి నుండి నియోజక వర్గంలో ఎక్కడా వివాదాలకు,

గొడవలు, ఘర్షణలకు తావులేకుండా కార్యకర్తలకు నచ్చచెప్తూ అభివృద్ధి వైపు పాలన కొనసాగిస్తున్నారు.ఈ విధానంతో నియోజకవర్గం లోని వర్తక వ్యాపారులు ప్రశాంతంగా వారి వ్యాపారాలు కొనసాగించుకుంటున్నారు.అంతే కాదు ప్రత్యర్థి పార్టీ నాయకులు,

కార్యకర్తలు సైతం ప్రశాంతంగా జీవిస్తున్నారు.

సమర్థవంతమైన ఈ విదానం కొందరికి అసమర్థ తనంగా కనిపిస్తుంది.

అలాంటి వారికి ఆయన తనదైనశైలిలో హెచ్చరికలు చేయడం జరుగుతుంది.

ఏదేమైనప్పటికి మాచర్ల నియోజకవర్గంలో ప్రజలు ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలోజీవిస్తున్నారని అనడంలో ఎటువంటి సందేహం లేదు.